# నవభూమి హైదరాబాద్

10 మే,2025 శనివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in




## భారత్-పాక్ యుద్ధం

# తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 9:-** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు

**మీ ఆవేదన తీర్చలేదని, మురళీనాయక్ ఫ్యామిలికి సీఎం పరామర్శ**

మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు

# వివాదాస్పదంగా ప్రభుత్వ నిర్ణయం

- జూబ్లీహిల్స్‌లో వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయానికి స్థలం
- అభ్యంతరం వ్యక్తం చేసిన స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

**బంజారాహిల్స్, నవభూమి ప్రతినిధి మే 9:-** ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే జూబ్లీహిల్స్ డివిజన్ పద్మాలయ అంబేద్కర్ బస్తీని అనుకుని ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని పాతబస్తీకి చెందిన ఆర్టీఏ కార్యాలయం కోసం కేటాయించడం వివాదాన్ని రాజేసింది. పేదలు నివాసం ఉంటున్న ఫిలింనగర్ బస్తీల్లోని విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీ, పేదల కోసం దవాఖాన నిర్మాణాల కోసం తాము ఎన్నో ఏండ్లుగా పోరాడుతుంటే ఖాళీ స్థలాలు లేవని చెప్పిన రెవెన్యూ అధికారులు.. వేరే నియోజకవర్గానికి చెందిన ఆర్టీఏ కార్యాలయానికి ఖరీదైన స్థలం ఎలా ఇస్తారంటూ స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండలం సర్వే నెంబర్ 403 టీఎస్-1, బ్లాక్ ఎఫ్, వార్డు 9లో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో పద్మాలయ అంబేద్కర్ బస్తీని ఆనుకుని ఉన్న 1.30 ఎకరాల ఖాళీ స్థలంలో జూనియర్ కాలేజీ నిర్మించాలంటూ స్థానికులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఫిలింనగర్ 18 బస్తీల్లో సుమారు 1లక్షకు పైగా జనాభా ఉంటుందని, ఇక్కడ జూనియర్ కాలేజీ నిర్మిస్తే స్థానికులకు ప్రయోజనం ఉంటుందని ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసారు.





ఇదిలా ఉండా ఈ స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయిస్తూ నెలరోజుల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో కొన్నిరోజులుగా స్థలాన్ని చదును చేసేందుకు పనులు జరుగుతున్నాయి. కొండప్రాంతం కావడంతో మట్టి డంపింగ్ చేస్తూ స్థలాన్ని చదును చేస్తున్నారు. కాగా ఈ విషయంపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో పాటు స్థానికులు శుక్రవారం అక్కడకు వెళ్లి పనులను అడ్డుకున్నారు. పేద పిల్లల కోసం కాలేజీ నిర్మాణం చేయాల్సిన స్థలాన్ని వెస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయానికి ఎలా ఇచ్చారంటూ కార్పొరేటర్ వెంకటేష్ రెవెన్యూ అధికారులతో పాటు ఆర్టీఏ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది

# హై అలర్ట్.. నగరంలో భద్రత కట్టుదిట్టం



- మతపరమైన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా
- సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలి
- సిబ్బందికి ఉన్నతాధికారుల ఆదేశాలు
- భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధవాతావరణం నేపథ్యంలో నగరంలో హై అలర్ట్ కొనసాగుతున్నది
- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలి స్టేడియం, ఐటీ కారిడార్, హైటెక్ సిటీపై ప్రత్యేక నిఘా పెట్టారు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 9:-** హైదరాబాద్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. భారత్ పాక్ మధ్య పరిణామాల నేపథ్యంలో నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. కీలక స్థావరాలు, సైనిక కంటోన్మెంట్లు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిఘా పెంచారు. సిటీలో మతపరమైన అల్లర్లు తలెత్తకుండా ముందస్తుగా గతంలో ఇటువంటి అల్లర్లను ప్రోత్సహించిన వారిని గుర్తించి వారిపై కన్నేశారు. పాతబస్తీ, కంటోన్మెంట్, సైదాబాద్, మలక్‌పేట వంటి ప్రాంతాల్లో పోలీసు భద్రత కొనసాగుతోంది.



సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నారు. నగరంలో సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో అనుకూలతను బట్టి ఆయాప్రాంతాల్లో స్థానికుల సహకారం తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇప్పటివరకు పాకిస్థాన్ విషయంలో కొంత సానుకూలంగా స్పందించిన వారిని కూడా గుర్తించి వారిపై కూడా దృష్టిపెట్టినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో నగరంలో శాంతిభద్రతలు కాపాడడంతో పాటు యుద్ధవాతావరణం తలెత్తితే ప్రజ లు తమను తాము రక్షించుకోవడం, పోలీసుల చర్యలపై ఎప్పటికప్పుడు జోనల్ ఆఫీసర్లతో సీపీ సమీక్ష నిర్వహిస్తున్నారు.

**ప్రార్థన మందిరాలపై ప్రత్యేక దృష్టి..**

నగరంలోని ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ముందస్తుగా అన్ని ప్రాంతాల పోలీసులను అలర్ట్ చేశారు. ముఖ్యంగా మతపరమైన ప్రదేశాల చుట్టూ నిఘా పెంచారు. స్థానిక, డివిజనల్, జోనల్ స్థాయిలోని నైట్ డ్యూటీ అధికారులు రాత్రివేళల్లో తమ ఏరియాల్లోని ముఖ్యమైన ప్రార్థన ఆలయాలను సందర్శించి తనిఖీలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం.

ఎక్కడైనా ఏదైనా అనుమానాస్పద వస్తువు కనిపిస్తే వెంటనే తొలగించాలని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తగా మతపరమైన స్థలానికి ఏదైనా నష్టం జరిగితే దానిని వెంటనే సరిదిద్ది అక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ విషయంలో లోకల్ అధికారులే కీలక పాత్ర పోషించాలని, ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో టచ్‌లో ఉండాలని, ముఖ్యమైన సమాచారం ఉంటే క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకొని సీపీ వరకు ఎవరికైనా వెంటనే తెలిపేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గతంలో మతపరమైన అల్లర్లకు కారణమైనవారు కానీ, అందుకు ప్రేరేపించినవారు, అందులో పాల్గొన్నవారు ఎవరున్నా వారిపై నిఘా పెట్టినట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించి వారి భాగస్వామ్యంతో ఎటువంటి పరిస్థితినైనా గట్టెక్కించగలమని ఆ అధికారి అభిప్రాయపడ్డారు.


వేసవి తాపానికి ప్రకృతి ఇచ్చిన వరం 4

# ప్రభుత్వ భూమిలోని ఇండ్ల కూల్చివేత

### ఖాజాగూడ సర్వే నెంబర్ 27లో పలు నిర్మాణాలు









**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 9:** ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన పలు ఇండ్లను శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ కె.వెంకా రెడ్డి ఆదేశాల మేరకు మండల గిర్దావర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఖాజాగూడ గ్రామ సర్వే నెంబర్ 27లో కట్టిన ఆరు రేకుల ఇండ్లను బుల్డోజర్ తో తొలగించారు. వడ్డెర బస్తీ సమీపంలో స్మశాన వాటిక వెనక భాగంలోని ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా గదులు నిర్మించుకున్నారు. కాగా ఈ అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు

# పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలి

### నూతన జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేత

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 9:** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భోర?డే హేమంత్ సహదేవరావును జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. హాఫీజ్ పేట, మాదాపూర్ డివిజన్ల ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించేలా అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 9:** హైదరాబాద్: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు.

విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.









# ఉడ్ ల్యాండ్ ఘనంగా ప్రారంభం

- ముఖ్యఅతిథిగా తుఫాన్ హెచ్చరిక సినిమా నటుడు రాఖి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 09 మే:** కొత్తపేట పి ఎల్ టి మార్కెట్ ప్రక్కన వుడ్ ల్యాండ్ వస్త్రాలయం తుఫాన్ హెచ్చరిక సినిమా హీరో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించాడు, అని ఏజీఎం తెలియజేశారు.

హీరో రాఖీ మాట్లాడుతూ, బ్రాండెడ్ ఉడ్ ల్యాండ్ వస్త్రాలయం నిర్వహించిన యాజమాన్యాన్ని కొనియాడారు చక్కటి ధరలకు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన సంస్థ, ఈ ప్రాంత ప్రజలు కూడా,సద్వినియోగ పరచుకోవాలని, కొనియాడారు, లీలా ప్రసాద్ ఏజీఎం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం మొత్తంలో, 20 బ్రాంచీలను, కలిగి ఉన్న సంస్థ మాది, హైదరాబాద్, పట్టణ పరిధిలో 11వ, బ్రాంచిగా ప్రారంభించాము. అందరికీ అందుబాటు ధరలో ఉండే విధంగ వస్త్రాలను, అందుబాటులో ఉంచాము. ప్రారంభోత్సవం సందర్భంగా 40% డిస్కౌంట్, ఇస్తున్న ఏకైక సంస్థ హీరోయిన్, సుహానా, రేణు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో, రామకృష్ణ, విష్ణు, పవన్, శేషగిరి,, మయూరి, తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలపై కలిసి పోరాడుదాం

### జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 9:** ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి కలిసి వచ్చే ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలతో ఉమ్మడిగా ఉద్యమం చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు గాయంతో బాధపడుతున్న కేఎస్ఆర్ గౌడను ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్, ఆ పార్టీ నేతలు రాజు, తివారీ ఈ రోజు హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో కలిసి పరామర్శించారు. అనంతరం ఆ నాయకులతో కేఎస్ఆర్ గౌడ అనేక ప్రజా సమస్యలపై చర్చించారు. మొదట ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యాచరణ చేపడదామని, ఎన్నికల ముందు తదుపరి అంశాలు చర్చిద్దామని ఆయన వారికి వివరించారు. తమకు కూడా ఈ ఆలోచన నచ్చిందని ఐపిసీ అధ్యక్షుడు శ్రీధర్ అన్నారు. త్వరలో మరోసారి కలిసి ఒక అవగాహనతో ముందుకు పోదామని ఆయన కేఎస్ఆర్ గౌడతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, పార్టీ నాయకులు దామోదర, గోలుకొండ లక్ష్మీ నారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## భక్తి, మార్గం అయ్యప్ప శరణం: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్– మే 9:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి, శాంతి, రక్షణకు మార్గం అయ్యప్ప శరణమని అన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అంతకు ముందు స్థానిక హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు వరద రాజు, శ్రీశైలం యాదవ్, నరేష్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## మిస్ వరల్డ్ ప్రారంభ కార్యక్రమానికి సిద్ధమైన పోటీదారులు

■ గచ్చిబౌలిలో అలరించిన కంటెస్టెంట్స్ రిహార్సల్స్







**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 9:** గచ్చిబౌలి స్టేడియంలో మే 10న జరగనున్న మిస్ వరల్డ్%–%2025 ప్రారంభ కార్యక్రమానికి పోటీదారులు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో గ జరిగిన రిహార్సల్స్ ఉత్సాహంగా కొనసాగాయి. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న వివిధ దేశాల పోటీదారులు స్టేజ్పై తమ నడకలతో, నవ్వులతో, ఆకర్షణీయ కాస్ట్యూమ్స్తో అందంగా కనిపించారు. వారి ప్రతిభకు తగిన కార్యక్రమాలను ఎంపిక చేసుకొని ప్రాక్టీస్ చేశారు. సమయానుకూలంగా స్టేజ్ ఎంట్రీలు, గ్రూప్ మూవ్మెంట్స్, లైటింగ్, మ్యూజిక్ సెట్ అప్ తదితర అంశాలను నిర్వాహకులు పరిశీలించారు. ప్రధాన కార్యక్రమానికి ముందస్తుగా ప్రతి అంశాన్ని శ్రద్ధగా పరిశీలిస్తూ రిహార్సల్స్ పూర్తిచేశారు. ఈ ప్రారంభ వేడుకలో భారతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక మేలవింపుగా కార్యక్రమం ఆకట్టుకునేలా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వీవీఐపీ బ్లాకులు, మీడియా గ్యాలరీ, భద్రత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. భద్రతను పటిష్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

## వేసవి తాపానికి ప్రకృతి ఇచ్చిన వరం తాటి ముంజలు







**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 9:**
వేసవి తాపానికి తట్టుకోవడానికి ప్రకృతి అనేకరకాల పండ్లను మనకు ఇస్తుంది. అందులో ప్రధానంగా తాటి ముంజలు, ఈత చెట్ల పండ్లు, మామిడి పండ్లు వేసవి తాపను తట్టుకోవడానికి ప్రతి విషయంలో లభిస్తాయి. వేసవిలో ప్రతి ఒక్కరు శీతల పానీయాన్ని సేవిస్తారు , వేసవికాలంలోనే అరుదుగా లభించే పండ్లలో తాటి ముంజలు ఒకటి గ్రామాలలోని తాటి వనాల నుండి నగర పట్టణ శివారులోకి తీసుకువచ్చి పట్టణ వాసుల కోసం విక్రయిస్తున్నాను . నగరం చుట్టూ ఎక్కడ చూసినా గ్రామాల నుండి తీసుకువచ్చిన ముంజలు రోడ్లపై కనిపిస్తున్నాయి. ఒకవైపు మామిడి పళ్ళు మరొకవైపు తాటి మంజలు ఉన్నాయి. తాటి ముంజల్లో ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు వేసవి సీజన్లో తప్పకుండా తీసుకోవలసిన ఫ లమని పెద్దలు చెప్తున్నారు . వీటిని తినడం వల్ల ఎండ వేడి తాపానికి తట్టుకుంటుందని ఎలాంటి సన్ స్ట్రోక్ రాకుండా ఉంటుందని చెప్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాటి ముంజలతోపాటు , జూన్ మాసంలో ఇవే తాటి పండుగా మారడంతో వాటిని కూడా తినడం వల్ల ఎన్నో రకాల పీచు పదార్థాలు ఆరోగ్యానికి మంచిదని పౌష్టికంగా ఎంతో ఆరోగ్యాన్నిస్తాయని చెబుతున్నారు. తాటి పండు తో పాటు ఈత చెట్ల వనాల్లో ఈత పండ్లు కూడా ఇప్పుడే వస్తాయి వాటిని ఇండియన్ ఖర్జూర అంటూ తింటారని చెప్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో ఉన్నా ఈత వనాలను కొట్టివేయడంతో ఈత చేట్లు తగ్గిపోయాయని చెప్తున్నారు . తాటి వనాలు మాత్రం కరీంనగర్, అదిలాబాద్ , నిజామాబాద్, మెదక్,వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో అధికంగా ఉంటాయని చెప్తున్నారు. రెండు నెలలపాటు తాటి ముంజలు ప్రజలకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ నేతను పరామర్శించిన వద్దేపల్లి



**కూకట్ పల్లి , మే 09, (నవభూమి ప్రతినిధి) :** కెపిహెచ్ బీ డివిజన్ సీనియర్ బీజేపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గౌతమ్ న్యూరో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రీతం రెడ్డితో కలిసి ఆసుపత్రికి చేరుకొని శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో నిత్యం చురుగ్గా పాల్గొనే శ్రీనివాస్ రెడ్డిని అనారోగ్య పరిస్థితుల్లో చూడటం దుఃఖకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం అందించడం కష్టమవుతోందని తెలిపారు. దీనిని గమనించిన రాజేశ్వరరావు, హాస్పటల్ వైద్యులకు ప్రత్యేక సూచనలు ఇచ్చి మెరుగైన చికిత్స కల్పించాలని కోరారు. తమవంతు ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. త్వరలోనే శ్రీనివాస్ రెడ్డి కోలుకొని మళ్లీ తమ సేవలలోకి రావాలని ఆకాంక్షించారు

# మహిళా ఆర్థికాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– మే 9:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా పొదుపు సంఘాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ పొదుపు సంఘం నకు 20 లక్షలు, సరోజిని మహిళా పొదుపు సంఘం నకు 18 లక్షలు, తిరుపతి పొదుపు సంఘం నకు 17 లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణ పత్రాలను ఎమ్మెల్యే పొదుపుసంఘం సభ్యులకు అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమని, మహిళా పొదుపు సంఘాల సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండి కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. తద్వారా వారి కుటుంబాలే కాక, రాష్ట్రం, దేశం ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, పొదుపు సంఘాల సభ్యులు ఎం.పద్మ, అపర్ణ, దుర్గా దేవి, అంజలి, అన్నపూర్ణ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్–మే 9:(నవభూమి ప్రతినిధి)**లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు

## కనీస వేతనం ఇవ్వాలని మే 20న

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి

- మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి
- పోచారం మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ నేతలు పిలుపు



**కుత్బుల్లాపూర్ - మే 9:(నవభూమి ప్రతినిధి)** కోట్లాదిమంది అసంఘటిత కార్మికులకు రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కు లు లేకుండా కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా ప్రతీ కార్మికుడికి 26,400 కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ మే 20 సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు ప్రత్యక్షంగా భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు చింతల యాదయ్య సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబిత లు పిలుపునిచ్చారు శుక్రవారం మున్సిపల్ కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు పోచారం మున్సిపల్ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారు అనంతరం సిఐటియు సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబితలు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలనుఉపసంహరించుకోవాలని కోరుతూ మే20న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మె లో కార్మికులు ఉద్యోగులు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డ హక్కులను కాలరాస్తున్నారని 100 ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్దిగ్గజాలకుదాచిపెడుతుందని విమర్శించారు తక్షణమే లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం కార్మికుడి కనీస వేతనం26,400ఇవ్వాలనితీర్పునిచ్చిందని కానీ పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా వెట్టిచాకిరి బానిసగిరి చేయించుకుంటున్నారని విమర్శించారు పోచారం మునిసిపల్ కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులు కుటుంబాల పోషణ భారంగా మారిందని తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మికులు కర్షకులు దేశ ప్రజలందరి హక్కులు ప్రతిబింబించేవిధంగాఉంటుందన్నారు కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమ్మె తిరుగుబాటు బావుట ఎగురవేస్తుందన్నారు కార్మికులు ఉద్యోగులు ప్రజలు మే 20 సార్వత్రిక సమ్మె లో ప్రత్యక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పోచారం మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు జి అశోక్ ఎన్ దాసు నాయకులు బిక్షపతి కృష్ణ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- సిఐటియు డిమాండ్
- కార్మికుల కడుపుమంట, ఎంత ఆక్రోశించిన పట్టని మున్సిపల్ అధికారులు
- మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపు బాధ్యత ప్రభుత్వమే వహించాలి, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో మున్సిపల్ ఉన్నతాధికారుల వివక్ష!
- సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్

**కుత్బుల్లాపూర్ - మే 9:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో 28వ తేదీ పెండింగ్ వేతనాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా కమిషనర్ ప్రమేయంతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నాను ఉద్దేశించి పెండింగ్ వేతనాలు మే రెండవ తేదీ మార్చి ఏప్రిల్ 2 మాసాల వేతనాలు చెల్లిస్తామని వాగ్దానం చేశారన్నారు. ధర్నా అనంతరం మేనేజర్ గారితో చర్చించినప్పుడు ట్రెజరీకి పంపిన మార్చి నెల చెక్కు ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్నదని ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అప్రూవల్ అయిన తర్వాతనే వేతనం వస్తుందని చెప్తున్నార న్నారు. ధర్నా రోజు చెక్కు క్యాన్సిల్ చేసి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కనీసం ఏప్రిల్ నెల వేతనం కూడా పూర్తిగా కార్మికులందరికీ అందలేదు. ఈ విషయమై మేనేజర్ స్పందిస్తూ హెచ్డిఎఫ్సి బ్యాంకులో మున్సిపల్ నిధులు ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు కార్మికులకు జమ చేయడంలో ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయమై వెంటనే ప్రభుత్వ బ్యాంకుకు నిధులు మల్లించాలని యూనియన్ గా కోరడమైనది. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం మా పరిధిలో లేదని చెప్పారన్నారు. కార్మికుల గ్రూపులకు సంబంధించి అకౌంట్స్ను యాక్సిస్ బ్యాంకుకు మార్చి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మార్చి నెల వేతనం చెల్లింపులు మేము చేయగలిగినది ఏమీ లేదని మేనేజర్ పవన్ కుమార్ గారు వెల్లడించడమైనది. కావున వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు పెండింగ్ వేతనాల విషయమై సమస్యను పరిష్కరించి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫైనాన్స్ లోని ఉన్నతాధికారులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల చెక్కులను మాత్రమే అప్రూవల్ చేయకుండా వేతనాలు సమయానికి చెల్లించకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులందరూ ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ సామాజిక తరగతులకు సంబంధించిన వారిని గుర్తు చేశారు. కావున వెంటనే కార్మికుల కడుపు మంట ఆక్రోసాన్ని గుర్తించి ప్రభుత్వమే బాధ్యత వహించి మున్సిపల్ అధికారులు వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటీయూగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్ వేతనాలు విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఐక్యమై పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు చిన్న నరసింహ మహిపాల్ నాగయ్య నరసింహ శీను అలివేలు మనీ లక్ష్మీ నరసమ్మ మరియు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.





## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**కుత్బుల్లాపూర్ - మే 9:(నవభూమి ప్రతినిధి)** ఏఐటియుసి .వి హరినాథ్ రావు ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండులో బిల్డింగు ఆటో కార్మికులతో కలిసి గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షులు చెర్లపల్లి రాములు గారు హాజరై మాట్లాడుతూ మే 20 /5/2025 నాడు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు కార్మికుల డిమాండ్స్. 4.లేబర్ కోడ్ లను రద్దు చేసి.44 కార్మిక చట్టాలను అమలు చేయాలి. పి. ఎఫ్ . ఈఎస్ఐ. గ్రాడ్యూటీ. బోనస్. టెన్షన్. చట్టాలను అమలు చేయాలి . హమాలి. ఆటో. ట్రాన్స్ పోర్టు. కార్మికులకు సామాగ్రా సంక్షేమ చట్టాన్ని తేవాలి. యూనియన్ ల. చట్ట ప్రకారం చేయాలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగులకు పిఆర్సి 50% వెంటనే ప్రకటించాలి. మున్సిపల్ .ఔట్సోర్సింగ్. కాంట్రాక్టు.మరియు .అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి.భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షలు ప్రమాద బీమా 60 సంవత్సరాల నుండి ప్రతి కార్మికుడికి 10 వేల పెన్షన్.30 వేల సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను 1100 కోట్లను వెంటనే చెల్లించాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి.గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి. అంగన్వాడి. ఆశ. మధ్యాహ్న భోజనం. గురుకుల మెడల్ హాస్టల్.



ఐకెపి కార్మికులకు నెలకు రూ.26వేల జీతం చెల్లించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి. బ్యాంకులను ఇతర బ్యాంకులో విలీనం చేయాలి. గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని సవరించి జెడ్పి నిధుల నుండి నేరుగా రూ.26 వేల జీతం చెల్లించాలి. ఎన్ హెచ్ ఎం స్కీం 2వ ఏఎన్ఎం లను అన్ని రకాల కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి.ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600/లు దిన కూలీలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జగద్గిరిగుట్ట అధ్యక్ష కార్యదర్శులు ముసలయ్య సామ్వేల్ సోమయ్య కృష్ణ మల్లేష్ అశోక్ ఆశప్ప రాజు కనకరాజు మహేష్ బాలరాజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతిదేహనికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు





**ఉప్పల్ - మే 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజి రెడ్డి స్వర్గస్థులైనారు వారి పార్థివ దేహాన్ని రాష్ట్రఐటి, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు

## రవీంద్రభారతిలో ఘనంగా భారత కళోత్సవం - 2025



**ఖైరతాబాద్ మే 09 (నవభూమి ప్రతినిధి)-** ప్రతి అడుగులో గ్రేస్, ప్రతి కదలికలో సంప్రదాయం క్లాసికల్ డ్యాన్స్ యొక్క టైంలెస్ రీథంను . భారతకళోత్సవం - 2025(రవీంధ్ర భారతి- హైదవ) చీఫ్ గెస్ట్ యాంట్స్ ఇన్స్టిట్యూట్‌లు, రాజహ్మంద్రి కళాక్షే ట్రాన్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్పాసర్స్ నిహరికాస్ కళాక్షేత్రం హైదరాబాదు భావయామి ఇన్నిట్యూషన్ ఆఫ్ ఆర్ట్స్ రాజమండ్రి , బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్ విన్నర్లు స్టూడెంట్స్ శాన్వి , కొవిడ్స్ కర్ని ,నైనిక కిరణ్, కిరణ్ కుమార్ మదర్ ప్రశాంతి ,పి సహస్ర, ఎస్ శన్విక ప్రియ, జి కే వజిని, టెంటూ తిషజే ,బి నందిని,శ్రియ ఆత్మకూరు ,తాత శాన్వి, ఎం అక్షర, కార్తీక ,శర్వాన్, గురు నృత్యాంజలి మంగం పద్మావతి ఎ ఆధ్య, భారతకళోత్సవం-2025గౌరవనీయ అతిథి,చీఫ్ క్యెస్ట్ యాంట్స్ ఇన్‌స్టిట్యూట్‌లు, రాజహ్మంద్రి, కళాక్షే ట్రాన్ హైదరాబాద్. డా.వేదాంతం రామలింగ శాస్త్రి ,వీవీఎస్ జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కార్యాలయానికి తాళం

**జూలురుపాడు, మే 08 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని మాచినేని పేట తండాలో అర్హులైన వారికి జాబితాలో చోటు లేదని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నినదిస్తూ మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు.శుక్రవారం కార్యాలయంలో కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నారు.

## ఐకమత్యంతో కాలనీ అభివృద్ధికి పాటుపడాలి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ఎమ్మెల్యేను కలిసిన జేపీఎన్ నగర్ నూతన కార్యవర్గం

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి మే 9:** మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ (జెపి నగర్) రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని శుక్రవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలపై



స్పందిస్తూ కాలనీ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కోటి రెడ్డి, అంజయ్య, సూర్యనారాయణ, బసవేశ్వరరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీధరచారి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

## చందానగర్ సెంట్రోలో భారీ అగ్నిప్రమాదం

- 2016లో కూడా మంటల్లో కాలిన భవనం
- కాలి బూడిదైన పక్క భవనంలోని క్లాత్ షోరూం
- ముంబాయి జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 9:** చందానగర్‌లోని గంగారం వద్ద సెంట్రో ఫుట్ వేర్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడడడంతో పక్కనే ఉన్న ఆర్కే కలెక్షన్స్ బిల్డింగ్‌కు కూడా మంటలు వ్యాపించాయి. సెంట్రో ఫుట్ వేర్‌తో పాటు ఆర్కే కలెక్షన్స్ బట్టల దుకాణం కూడా పూర్తిగా కాలిపోయింది. మరో వైపు హాస్పిటల్ ఉండడంతో ఆ భవనానికి కూడా మంటలు వ్యాపించే ప్రమాదం ఉండడంతో అందులోని పేషెంట్లు, సిబ్బందిని పోలీసులు ఖాళీ చేయించారు. ముంబాయి జాతీయ రహదారి 65పై గంగారం వద్ద గల సెంట్రో ఫుట్ వేర్ వాణిజ్య భవనంలో శుక్రవారం సాయంత్రం మరోసారి అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలో మీటర్ పైగా వాహనాలు స్తంభించడంతో కొంతసేపటి వరకు అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ఐదు అగ్నిమాపక యంత్రాలు చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలు ఆర్పివేశారు. ఐదారు గంటల పాటు చందానగర్



పోలీసులు, రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి తీవ్రంగా ప్రయత్నించారు. సెంట్రో ఫుట్ వేర్ స్టోర్ లోని షూలు, చెప్పులు, ఇతర సామాగ్రి కాలి బూడిద అయ్యాయి. ఆర్కే కలెక్షన్స్ లోని బట్టల షాపులో కూడా మంటలు అంటుకోవడంతో కొంతమేర నష్టం వాటిల్లింది. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించిందా మరేదైనా కారణం ఉందా తెలియాల్సి ఉంది.

ఇదే భవనంలో 2016, ఆగస్టు 6న మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించడం గమనార్హం. ఈ భవనం పూర్తిగా దెబ్బ తినడంతో కూల్చివేయాలని భవన నిర్మాణ నిపుణులు సూచించినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ఈ భవనానికి మరమ్మతులు చేసి సెంట్రో ఫుట్ వేర్ పెట్టారు. భవనం పటిష్టతపై అప్పట్లోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని మరమ్మతులకు అనుమతి ఇచ్చినట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ భవనంలో అక్రమంగా సెల్లార్ నిర్మించి ఎలాంటి పార్కింగుకు అనుమతించకుండా అందులో కూడా వ్యాపారం చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. పరిసర భవనాల్లో కూడా ఎలాంటి పార్కింగ్ లేకపోగా కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# ఘనంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షికోత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు

### ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలో 7వ సప్తమి ఉత్సవాలు





**కూకట్‌పల్లి, మే 9,(నవభూమి ప్రతినిధి) :** ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఏడవ వార్షికోత్సవం (సప్తమి) వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ నివాసితులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు

# అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - మే 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ హరిహరసుతాన్ అయ్యప్ప స్వామి ఆలయం విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీ ధర్మ శాస్త్ర సేవ సమితి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ:సంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి. లక్ష్మ రెడ్డి, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, ప్రధాన కార్యదర్శి సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్ రెడ్డి మరియు కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# విద్యుదాఘాతంతో పాడి గేదెల మృతి

**ఏనుకూరు, నవభూమి, మే 9:** విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూతక లింగన్నపేట గ్రామ సమీపంలోని పొలాల్లో గురువారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన చింతన బోయిన నరసింహారావు, చింతనబోయిన రామదాసు కు చెందిన రెండు పాడి గేదెలను గురువారం ఉదయం మేత కోసం సమీపంలోని పొలాల వైపు తోలారు. దీంతో అవి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం వారిరువురూ వెతుక్కుంటూ పొలాల వైపు వెళ్ళగా గ్రామ సమీపంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పంతగాని జానకి రాములు పొలంలో విద్యుత్తు తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందినట్లు గుర్తించారు

# తప్పుడు పరిశోధనలతో నిధుల దుర్వినియోగం

## సెంటెగ్రో స్వచ్ఛంద సంస్థ ఆరోపణ

**ఖైరతాబాద్ మే 09 (నవభూమి ప్రతినిధి)-** హైదరాబాద్ నగరంలోని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లో పురుగుమందుల అవశేషాల విశ్లేషణ విషయంలో భారీ శాస్త్రీయ మోసం, నిధుల దుర్వినియోగం జరిగాయని ముంబైకి చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ అగ్రికల్చర్ (సెంటెగ్రో) అనే స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)కు ఏడాదికి దాదాపు రూ.4వేల కోట్ల బడ్జెట్ ఉంటుంది. ఈ ఐసీఎంఆర్ పరిధిలో పనిచేసే హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ - ఎన్ఐఎన్). సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం, ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎన్. సిన్హా (ఫోన్ నెం. 040-27197405), జూనియర్ శాస్త్రవేత్త దిలేశ్వర్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన బూటకపు పరిశోధన వివరాలు తెలిశాయి. దిలేశ్వర్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నారు.

ఆర్గానోఫాస్ఫేట్ క్రిమిసంహారక మందుల ప్రభావానికి గురైన మొక్కల న్యూరోబిహేవియరల్, బయోజెనిక్ అమైన్ల వ్యక్తీకరణలపై పరిశోధన చేయడానికి డాక్టర్ ఎస్ఎన్ సిన్హాకు ఐసీఎంఆర్ రూ .41.47 లక్షలు కేటాయించింది. ఈ మొత్తాన్ని ఉపయోగించి డాక్టర్ ఎస్.ఎన్.సిన్హా, దిలేశ్వర్ కుమార్ 6 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అయితే ఆ పత్రాలు నకిలీ, తప్పుడు సమాచారంతో నిండి ఉన్నాయని సెంటెగ్రో కనుగొంది. ఈ నివేదికలు ప్రాథమిక పరిశీలనకు కూడా నిలబడవని, విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన శాస్త్రీయ నియమాలు, సూత్రాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని సెంటెగ్రో బలమైన సాక్ష్యాలను అందించింది. ఆశ్చర్యకరంగా ఐసీఎంఆర్ (ఢిల్లీ), ఎన్ఐఎన్ (హైదరాబాద్), ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) ఈ మోసానికి సంబంధించి పక్కా ఆధారాలను పరిశీలించిన తర్వాత కూడా మౌనం దాల్చాయి. ఎన్ఐఎన్ మాత్రం తాను ప్రచురించిన ఆరు పరిశోధక పత్రాల్లో ఒకదాన్ని ఉపసంహరించుకుంది. దిలేశ్వర్ కుమార్‌కు సీఎస్ఐఆర్ ఫెలోషిప్ కూడా లభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అంటే.. ఈ మోసపూరిత పరిశోధనకు రెండు వేర్వేరు ప్రభుత్వ సంస్థలైన ఐసీఎంఆర్, సీఎస్ఐఆర్‌ల మద్దతు ఆయనకు లభించింది. దీనిపై వెంటనే తగిన దర్యాప్తు జరిపించి, ప్రజలకు సైన్స్‌పై ఉన్న నమ్మకాన్ని తప్పుడు నివేదికలతో చెడగొట్టినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖా మంత్రి జేపీ నడ్డాను సెంటెగ్రో కోరింది. అలాగే తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ కులపతి అయిన జిష్ణుదేవ్ వర్మ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుని, దిలేశ్వర్ కుమార్‌కు ఓయూ నుంచి పీహెచ్‌డీ మంజూరు కాకుండా ఆపాలని సెంటెగ్రో విజ్ఞప్తి చేసింది. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచే వాటికి నిధులు సమకూరుతాయి. పరిశోధనకు కేటాయించిన రూ.41.47 లక్షల నిధులను దుర్వినియోగం చేస్తూ పైన పేర్కొన్న శాస్త్రవేత్తలు రూపొందించిన నకిలీ, ఫోర్జరీ డేటా గురించి రెండు సంస్థలకూ తెలిసింది. శాస్త్రీయ మోసాన్ని క్రిమినల్, ఆర్థిక నేరంగా పరిగణించాలని, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సెక్షన్ 111 (1) (3) ప్రకారం నేరస్థులను శిక్షించాలని అధికారులను సెంటెగ్రో కోరింది.

# జేఎన్టీయూ అనుబంధ కళాశాలల మెస్సులను

# స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్‌లా మార్చు చేయాలి

### ■ డిమాండ్ చేసిన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం



**కూకట్‌పల్లి, మే 9, నవభూమి ప్రతినిధి :** జవాహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల మెస్సుల నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు బదులుగా విద్యార్థులే నిర్వహించే స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ గా మార్పు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫోరం ప్రతినిధులు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం నేతలు గోపాల చంద్రశేఖర్, పూల అరవింద్ కుమార్ మాట్లాడుతూ...మెస్సుల నిర్వహణలో ప్రైవేట్ ఏజెన్సీలు అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. గత వారం రోజులుగా మెస్ టెండర్ ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై పత్రికల్లో కథనాలు వెలువడటంతో విశ్వవిద్యాలయ ప్రతిష్ట దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక, గత ఏడాది నుంచి అనేక సందర్భాల్లో ఆహారంలో కల్తీ పదార్థాలు, పురుగులు, ఎలుకలు వంటి ఘటనలు నమోదైందని వెల్లడించారు. విద్యార్థులే మెస్సులను నడిపితే విశ్వవిద్యాలయంలో రాజకీయ ఒత్తిళ్లు తగ్గుతాయని, కాంట్రాక్టర్ల ద్వారా అధికారులు ఎదుర్కొంటున్న బెదిరింపులు, కోర్టు వివాదాలకు ముగింపు పలికే అవకాశం ఉంటుందని ఫోరం అభిప్రాయపడింది. జగిత్యాల, సుల్తాన్పూర్, మంథని, వనపర్తి, మహబూబాబాద్, పాలేరు, సిరిసిల్ల వంటి అనుబంధ కళాశాలల మెస్సులను ఈ విద్యా సంవత్సరం నుంచే స్టూడెంట్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ కృష్ణ, సిద్ధార్థ, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన తెలంగాణ

# ప్రదేశ్ మలయాళీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పిసి అజిత్



**హైదరాబాద్, 09 మే (నవభూమి):** సికింద్రాబాద్‌లోని ప్రిన్స్ హోటల్‌లో తెలంగాణ ప్రదేశ్ మలయాళీ కాంగ్రెస్ (టీపీఎంసి) రాష్ట్ర స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి వివిధ ప్రాంతాల నుండి మలయాళీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. సభలో కీలక అంశాలపై చర్చించిన అనంతరం, సంస్థ యొక్క నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిసి అజిత్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోగా, గఫూర్ ప్రిన్స్ మేఘనాద్ ఆగస్టీన్ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. టిఎన్ మోహనన్ నాయర్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇంకా, పుష్పరాజ్ పుతుకుట్టి మరియు మనోజ్ మత్తాయిని జాయింట్ సెక్రటరీలుగా నియమించగా, పనంపిల్లి విజయకుమార్ మీనన్ ట్రెజరర్ పదవిని స్వీకరించారు. ఈ సందర్భం పురస్కరించుకొని పార్టీ నూతన అధ్యక్షుడు పిసి అజిత్ మాట్లాడుతూ, తెలంగాణలో నివసిస్తున్న మలయాళీల హక్కుల కోసం పోరాడడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, పార్టీని మలయాళీ సమాజానికి మరింత సమీపంగా తీసుకువెళ్లే విధంగా కార్యక్రమాలు రూపొందించ నున్నట్లు వెల్లడించారు. చివరిగా, సభ్యులు సంఘటితంగా పని చేయాలని, సమాజాభివృద్ధికి చురుకుగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు

# హెలికాప్టర్‌లో పర్యటనలపై మంత్రి ఉత్తమ్ క్లారిటీ



**హైదరాబాద్ మే 9, (నవ భూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ మంత్రులు హెలికాప్టర్‌లో పర్యటిస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నేతలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తే గంటకు 300 లీటర్ల ఫ్యూయల్ కాలుతుందని తెలిపారు. రూ.100లకు లీటర్ ఫుయల్ అవుతుందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడికి పోయినా లక్ష నుంచి రూ. 1.20 వేలు ఖర్చు అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టే ఒక్కో కార్యక్రమానికి తాము ముగ్గురు లేదా నలుగురం మంత్రులం కలిసి వెళ్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. రోడ్డు మార్గంలో వెళ్తే పోలీసులు, అధికారులు, కాన్వాయి ఖర్చులు అన్ని ఇంతకు మంచి అవుతాయని తేల్చిచెప్పారు. సమయం కూడా చాలా పడుతుందని అన్నారు. హెలికాప్టర్ ప్రజల అవసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. తాము తిరిగే హెలికాప్టర్ గత కేసీఆర్ ప్రభుత్వమే లీజుకు తీసుకుందని గుర్తుచేశారు. తమకు అదనపు ఖర్చు కేవలం ఫ్యూయల్ ఖర్చేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల రివ్యూకు వెళ్తే ఆఫ్‌డేలో రివ్యూ చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రోడ్డు మార్గంలో వెళ్లి రివ్యూ చేయాలంటే నాలుగు రోజుల సమయం పడుతుందని అన్నారు. మంత్రులు హెలికాప్టర్‌లో తిరగడానికి ప్రజల పనులు త్వరగా పూర్తి చేయడానికేనని చెప్పారు. హెలికాప్టర్‌లో తిరగడం తమకు సోకు కాదన్నారు. ఇవన్నీ తెలిసి తాము విస్తృతంగా పర్యటిస్తూ పని చేస్తున్నామనే కడుపు మంటతో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# నెరవేరనున్న పదేళ్ల ఆకాంక్ష : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**హైదరాబాద్ మే 9, (నవ భూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ తెలిపింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇవాళ(శుక్రవారం) నిమ్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నిమ్స్ 2024 ప్రగతి నివేదికను దామోదర రాజనర్సింహకు నిమ్స్ డైరెక్టర్ బీరప్ప అందజేశారు. నిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు, ఓపీ, ఐపీ సేవలు పెరిగాయని అన్నారు. ఏడాదిలో పెద్ద సంఖ్యలో రొబొటిక్ సర్జరీలు జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బందిని మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. ఆరోగ్యశ్రీ ఇన్‌సెంటివ్ ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నిమ్స్ డాక్టర్లు, స్టాఫ్ పదేళ్ల ఆకాంక్ష నెరవేరింది. ఆరోగ్యశ్రీ పేషెంట్లకు చికిత్స అందించినందుకుగానూ వచ్చే డబ్బుల్లో 35 శాతం ఇకపై డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రభుత్వం అందజేయనుంది. ఈ మేరకు నిమ్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ ఆమోదం తెలిపారు. 2023 కంటే 2024లో అవుట్ పేషెంట్ల సంఖ్య 12.6 శాతం పెరిగిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆరోగ్యశ్రీ కింద అడ్మిట్ అయిన పేషెంట్ల సంఖ్య 22.4 శాతానికి పెరిగిందని చెప్పారు. అయితే నిమ్స్‌లో చికిత్స కోసం 2024లో 11వేల మంది పేదలకు ఎల్‌వోసీల ద్వారా చికిత్స చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2023లో కేవలం 5800 మందికి మాత్రమే ఎల్‌వోసీ కింద చికిత్సలు చేసింది. గతేడాది కాలంలో నిమ్స్‌లో సుమారు 350 రోబొటిక్ సర్జరీలు చేశారు. సుమారు 800లకు పైగా పోస్టుల భర్తీకి మంత్రి అనుమతి ఇచ్చారు. ఇందులో డాక్టర్లు, నర్సులు సహా అన్ని రకాల పోస్టులు ఉన్నాయి. నిమ్స్ కొత్త బిల్డింగుల నిర్మాణ పనులపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

## కూకట్‌పల్లి ఎల్లమ్మబండ ఫోర్త్ ఎస్టేట్ కాలనీలో

# అర్ధరాత్రి ఇళ్లు కూల్చివేత: నిందితుల బైండోవర్

■ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో జగద్గిరిగుట్ట పోలీసుల చర్య







**కూకట్‌పల్లి, మే 9, (నవ భూమి ప్రతినిధి) :** పేదల ఇళ్లను అర్ధరాత్రుల్లో అక్రమంగా కూల్చివేసిన దుండగులపై పోలీసులు చివరకు కఠినంగా స్పందించారు. మేడ్చల్ జిల్లా, కూకట్పల్లి మండలం శంషీగూడ గ్రామంలోని సర్వే నెం.57 ప్రాంతంలో (ఫోర్త్ ఎస్టేట్ కాలనీలో ) 25 సంవత్సరాలుగా నివాసముంటున్న పేదల ఇళ్లపై కొంతమంది దుండగులు, గూండాలు, రౌడీషీటర్ల సహకారంతో దాడులకు పాల్పడి, జేసీబీలతో ఇంట్లో ఉండగానే ఇళ్లు కూల్చుతున్న ఘటనలు పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. బాధితులు పదే పదే పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవడంతో, చివరకు హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ జరగుతోంది. ఈ పిటిషన్ తో పాటు, బాధితుల నుండి వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఎవిక్షన్ ఉత్తర్వులు లేకుండా అర్ధరాత్రి ఇళ్లు కూల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శంషీగూడ ప్రాంతంలో అనేక ఇళ్లను అక్రమంగా కూల్చడంలో ప్రధాన పాత్ర పోషించిన వెలుగు దినపత్రిక విలేఖరి పి. వెంకటేశ్వరరావు, వెంకట్ అనే ఇద్దరు నిందితులను శుక్రవారం జగద్గిరిగుట్ట సీఐ నర్సింహా నేతృత్వంలో, బాలానగర్ డీసీపీ కార్యాలయంలో బైండోవర్ చేశారు. వీరిపై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఇప్పటికే పదుల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయి. కోర్టుల నుండి ఇంటరిమ్ ఇంజెక్షన్ ఆర్డర్లు ఉన్నా పట్టించుకోకుండా, అర్ధరాత్రిళ్లు వందలమంది కిరాయి గుండాలు దౌర్జన్యంతో ఇళ్లు కూల్చడంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులపై దాడులకు పాల్పడ్డట్టు బాధితులు పేర్కొన్నారు.

ఈ ఘటనలపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ స్థాయిలో అరాచకాలు జరగడమే కాకుండా, అధికార యంత్రాంగం దీన్ని ప్రారంభంలో నిర్లక్ష్యంగా తీసుకున్నదంటూ పలువురు ఆరోపించారు. పోలీసుల తాజా చర్య పాజిటివ్‌గా ఉన్నప్పటికీ, బాధితులు మాత్రం...నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్.. తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు



**హైదరాబాద్ మే 9, (నవ భూమి ప్రతినిధి) :** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పోలీస్ అధికారులు సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లోనూ ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. ఇవాళ(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో శాంతి భద్రతలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన హై లెవెల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, అవినాష్ మహంతి, సుధీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. డిఫెన్స్ మాక్ డ్రిల్, భద్రతలు, రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై మల్లు భట్టి విక్రమార్క చర్చించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణకు సంబంధించిన విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా నిత్యం సమాచారం కోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులకు మల్లు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించి మాక్ డ్రిల్ చేపట్టాలని సూచించారు.

**రాజీవ్ యువ వికాసం పురోగతిపై చర్చ...**

అలాగే రాజీవ్ యువ వికాసం పురోగతిపై సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన క్యాలండర్ ప్రకారం రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి అవ్వాలని ఆదేశించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన మంజూరు పత్రాలు పంపిణీకి సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీలోగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 30వ తేదీ లోగా ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన సాంక్షన్ పత్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి జాప్యం జరగకుండా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు.

**కాంగ్రెస్‌పై అసత్య ప్రచారం: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ఆపరేషన్ సిందూర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంతమంది డ్యామేజ్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌కు తాము వ్యతిరేకం అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే దూరదర్శన్ చానల్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటోలతో ప్రసారం చేశారని చెప్పారు. ఈ విషయంపై జాతీయ కాంగ్రెస్ పరువునష్టం దావా వేసిందని గుర్తుచేశారు. పాకిస్తాన్‌పై భారత్ మొదలు పెట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా త్రివిధ దళాలకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశామని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి త్రివిధ దళాలతో ర్యాలీ చేశారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

**కాంగ్రెస్ మద్దతు...**

'పార్టీలకు అతీతంగా త్రివిధ దళాలు తీకునే నిర్ణయానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది. ఇప్పటికి 4సార్లు పాకిస్తాన్‌తో మనకు యుద్ధం జరిగింది. యుద్ధం జరిగిన మూడుసార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. 1947లో జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నారు. 1965లో లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధాన మంత్రిగా ఉండగా ఆపరేషన్ గ్రిబ్లాటర్ జరిగింది. 1971లో బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం కోసం ఈస్ట్ పాకిస్తాన్‌పై ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు యుద్ధం జరిగింది. 1999లో అటల్ బీహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగింది.

కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరించింది. సోఫియా ఖురేషి, యువీకసింగ్ ఇద్దరు మహిళలు ఈ యుద్ధంలో పాల్గొన్నారు. ఇద్దరు మహిళలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై దాడి చేయడం దేశం గర్విస్తుంది. ఏప్రిల్ 25న 7 బిలియన్ డాలర్ల లోన్ సాంక్షన్ చేయాలని చూస్తే.. పాకిస్తాన్ తో ఉగ్ర చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ చెప్పారు. కాంగ్రెస్ ఎప్పుడు యుద్ధం సమయంలో ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుంది' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.